అలంకారప్రాయమే..

- అందుబాటులో లేని అధికారులు
- తుప్పు పడుతున్న పరికరాలు
- మందుబాబులకు అడ్డాగా మారుతున్న వైనం



శాత్రాజుపల్లిలోని రైతువేదిక

వేములవాడరూరల్: రైతులకు వ్యవసాయ శాఖ అందుబాటులో ఉండాలని కొన్ని గ్రామాలను కలుపుకొని గత ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. రైతులు మండలకేంద్రానికి రావడంతో సమయం వృథా కావడంతో పాటు అందుబాటులోనే ఆశాఖ అధికారిని ఉంచాలని దాదాపు రూ.22లక్షలతో రైతు వేదికలను నిర్మించింది. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా రైతు వేదికల వద్ద వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలతో పాటు మందులు కూడా అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో వీటిని నిర్మించగా ఆచరణలో మాత్రం ఉండడం లేదని తెలుపుతున్నారు. గ్రామాల్లో ఉండే ఏఈవోలు కూడా ఇక్కడికి ఎప్పుడో ఓసారి వస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.

సౌకర్యాలు నిల్..

రూ.లక్షలాది రూపాయలతో నిర్మించిన రైతు వేదికల వద్ద సరైన సౌకర్యాలు లేవు. చాలా రైతు వేదికల వద్ద నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో రైతులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు, బాత్‌రూంలు నిర్మించినప్పటికీ నీటి సౌకర్యం లేకపోవడంతో చాలా గ్రామాల్లో నేటికీ ఉపయోగంలోకి రాలేదు.

మందుబాబులకు అడ్డాగా..

గ్రామ శివారులో నిర్మించిన రైతు వేదికలు మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. చాలా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో గ్రామశివారు ప్రాంతంలో ఈ వేదికలు నిర్మించారు. సాయంత్రం కాగానే వేదికల వద్ద అటెండర్లు, వాచ్‌మన్‌లు లేకపోవడంతో రాత్రి సమయంలో మందుబాబాబు అడ్డా వేస్తున్నారు. ఎక్కపడితే అక్కడ మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి.

సిబ్బంది కొరత

వేములవాడ అర్బన్ మండలంలో 11 గ్రామాలు ఉండగా రెండు రైతు వేదికలున్నాయి. అందులో ఇద్దరు మాత్రమే ఏఈవోలు ఉన్నారు. రూరల్ మండలంలో 17 గ్రామాలకు గాను మూడు రైతు వేదికలున్నాయి. ప్రస్తుతం ముగ్గురు ఏఈవోలు మాత్రమే 17 గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతుల పంట పొలాలు, గ్రామాల పర్యటనలకే సమయం సరిపోతుంది. ఇక రైతు వేదికల వద్ద ఏఈవోలు లేకపోవడంతో వచ్చిన రైతులు వెనుదిరుగుతున్నారు. కనీసం రైతు వేదికల వద్ద అటెండర్లను కూడా నియమించకపోవడంతో అన్ని పనులు ఏఈవోలే చూసుకుంటున్నారు. రెండు మండలాలకు ఒక్కరే వ్యవసాయ అధికారి విధులు నిర్వహించడంతో ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. సమావేశాలు, ఫీల్డ్ విజిట్ పేరుతో ఉన్న సిబ్బంది కూడా విధులకు ఎగనామం పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పేరుకే రైతు వేదికలు



రైతుల కోసం గత ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించింది. కానీ రైతులకు మాత్రం ఉపయోగం లేకుండా పోతున్నాయి. అందులో ఆశాఖ అధికారులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. పోకిరీలకు మాత్రం అడ్డాగా మారుతున్నాయి.

– రవికిషోర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి

అందుబాటులోకి తేవాలి



పలుగ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. రూ.లక్షలాది రూపాయలతో నిర్మించినా అన్నిగ్రామాల రైతులకు అందుబాటులో లేవు. దీంతో చాలామంది రైతులు వేదికలను ఉపయోగించుకోవడం లేదు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతువేదికలను ఉపయోగంలోకి తేవాలి.

– అడ్డిక జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్, చెక్కపల్లి

సిబ్బంది కొరతతో



వేములవాడ అర్బన్, రూరల్ మండలాల్లో ఐదుగురు ఏఈవోలు మాత్రమే ఉన్నా రు. వీరు ఫీల్డ్ విజిట్‌తో పాటు ఇతర పనులు కూడా చూడాలి. రైతు వేదికల వద్ద ఇప్పటి వరకు అటెండర్లు, ఇతర సిబ్బందిని మాత్రం నియమించ లేదు. అన్ని పనులు ఏఈవోలే చూసుకోవాలి.

– సాయికిరణ్, ఏవో, వేములవాడ

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ
- ఎల్లారెడ్డిపేటలో ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభం
- మొదటి రోజు విజేత పోలీస్ టీమ్



హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

ఎల్లారెడ్డిపేట: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివారం వాసుదేవరావు స్మారక క్రికెట్ పోటీలను స్థానిక జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మొదటి మ్యాచ్‌లో ఉపాధ్యాయుల జట్టుపై పోలీసుల జట్టు గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ప్రజాప్రతినిధుల జట్టుపై పాత్రికేయుల జట్టు విజయం సాధించింది. ఎన్నారై రాధారపు సత్యం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక, ఎంపీటీసీలు పందిర్ల నాగరాణి, ఎలగందుల అనసూయ, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎస్సైలు రమాకాంత్, రామ్మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు విందు భోజనం



విందుభోజనం అందిస్తున్న సంస్థ నిర్వాహకులు

సిరిసిల్ల: సిరిసిల్లకు చెందిన వి.రవీందర్–యమున దంపతుల గృహప్రవేశం ఆదివారం జరిగింది. ఈ వేడుకలో మిగిలిన ఆహారాన్ని ధరణి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సేకరించారు. ఆ భోజనాన్ని సిరిసిల్ల కార్మికవాడల్లోని నేరుపేదలు దాదాపు 50 మందికి పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ పెళ్లిళ్లు, విందులలో భోజనం మిగిలితే తమ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ భోజనాన్ని నిరుపేదలకు అందజేస్తామని పేర్కొన్నారు.

‘గృహజ్యోతి’కి దరఖాస్తులు



దరఖాస్తులు చేసుకుంటున్న వినియోగదారులు



బోయినపల్లిలో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డిపేట: గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీని సద్వినియోగం చేసుకునేందుకు జీపీ కార్యాలయాల్లో సెస్ అధికారులు ,గ్రామ కార్యదర్శులు ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో 200యూనిట్ల విద్యుత్ సబ్సిడీని సద్వినియోగం చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సెస్ అధికారులు తెలిపారు. అర్హులైన వారు ఆయాగ్రామాల్లో పెద్దఎత్తున తరలివచ్చి దరఖాస్తులు చేసుకున్నారు. ఈనెల 16 చివరి తేదీగా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సెస్ ఏఈ పృథ్వీధర్ గౌడ్, లైన్‌మెన్లు, కార్యదర్శులు, ప్రతేక అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని సెస్ వినియోగదారుల సేవాకేంద్రంలో ఆదివారం గృహజ్యోతి పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం సిబ్బంది సెస్ వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లుల వివరాలు నమోదు చేశారు. ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పై సెస్ సిబ్బంది వినియోగదారుల బిల్లు రసీదు, ఆధార్, రేషన్‌కార్డుల జిరాక్సు ప్రతులు, ఫోన్‌నెంబర్లు తీసుకొని డాటా ఎంట్రీ చేపడుతున్నారు. గతంలో ఇళ్లలోకి విద్యుత్ బిల్లులు తీసే రీడర్ వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని అధికారులు చెప్పారు. సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్ రామస్వామి, లైన్‌మెన్ నర్సింహరెడ్డి, సిబ్బంది అశోక్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: గృహజ్యోతి పథకానికి పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. ముస్తాబాద్, ఆవునూర్, పోతుగల్ గ్రామాల్లో ఆదివారం దరఖాస్తులు స్వీకరించామని సెస్ ఏఈ విష్ణుతేజ తెలిపారు. ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, రేషన్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తు జిరాక్స్‌లతోపాటు సెల్ నెంబర్ ఇవ్వాలన్నారు. అయితే 200 యూనిట్ల సబ్సిడీ కోసం వినియోగదారులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. ఐదు రోజులపాటు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుంటామని సెస్ ఏఈ తెలిపారు.

వడ్డెరులను ఎస్టీలలో చేర్చాలి



సిరిసిల్లటౌన్: తమ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌ను ప్రభుత్వానికి తెలియజేస్తామని జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూర దేవరాజు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన వడ్డెర మహాసభకు సిరిసిల్ల నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. దండుగుల తిరుపతి, పిట్ల వెంకటేశం, కొమ్మురాజుల ఐలయ్య, ఎల్లయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ముస్తాబాద్: దశలవారీగా మండలంలో అభివృద్ధి పనులు చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సేవాలాల్‌తండాలో ఎస్‌డీఎఫ్ ద్వారా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ తండాలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెకలిపారు. ఇప్పటికే మండలంలో లక్షలాది రూపాయలుతో పనులు ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి నాయకత్వంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రాజు, తాడెపు కొంరయ్య, రంజాన్ నరేశ్, లకావత్ ముణ్యా నాయక్, ప్రశాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

రుద్రంగి: బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ, పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదారి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన కార్మిక సంఘం నాయకులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు గణేశ్, దండి గంగాధర్, రమేశ్, భూమయ్య, గంగారాం, శ్రీను, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరీ



వృద్ధురాలిని వాహనంపై తీసుకెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి

వేములవాడ: బైక్‌పై దింపుతానంటూ ఓ వృద్ధురాలికి మాయమాటలు చెప్పి ఆమె మెడలోని మూడున్నర తులాల బంగారు గొలుసుకుని దొంగిలించిన ఘటన ఆదివారం వేములవాడలో జరిగింది. వేములవాడ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపిన వివరాలు. రాజన్న దర్శనానికి వరంగల్ నుంచి వచ్చిన వృద్ధురాలిని ఒకరు తన బైక్‌పై రూమ్ వద్ద దింపుతానని నమ్మించి ఎక్కించుకొని తీసుకెళ్లాడు. ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి ఆమె మెడలోని మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును లాక్కుని పరారయ్యాడు. బైక్ నంబర్ ప్లేట్‌పై 3 రాసి ఉందని, నిందితుడు మెరూన్ కలర్ షర్టు, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. సదరు వ్యక్తి కనిపిస్తే వేములవాడటౌన్ పోలీస్‌స్టేషన్ 87126 56413లో సమాచారం ఇవ్వాలని కోరారు.

క్లుప్తంగా

గృహప్రవేశానికి హాజరు



పాల్గొన్న ఆది శ్రీనివాస్, నాయకులు

రుద్రంగి(వేములవాడ): మండలకేంద్రానికి చెందిన పూదరి మహిపాల్, అల్లూరి రవీందర్ ఇళ్లలో జరుగుతున్న గృహ ప్రవేశవేడుకలకు ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, ఇప్ప మహేశ్, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన శుభకార్యాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జైసేవాలాల్ ఊరుతండాలో ఇస్లావత్ రవి గృహ ప్రవేశానికి, సుద్దాలలో జరిగిన ఓ కార్యానికి హాజరయ్యారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సదానందం, మానుక సత్యం, అజీమ్ హాజరయ్యారు.

కొండూరి పరామర్శ



పరామర్శిస్తున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మహ్మద్ మున్వర్ అలీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం టిస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకులు బంద రమేశ్, తదితరులున్నారు.

ప్రశాంతంగా ‘గురుకుల’ పరీక్ష

సిరిసిల్లఎడ్యుకేషన్: రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్ష జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా పరీక్షల నియంత్రణ సహాయాధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఆరు పరీక్షా కేంద్రాల్లో 2,043 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1946 మంది హాజరైనట్లు వెల్లడించారు. జిల్లాలో 95శాతం హాజరైనట్లు తెలిపారు.

కన్యకా పరమేశ్వరికి పూజలు




పూజలు చేస్తున్న ఆర్యవైశ్యులు

ముస్తాబాద్: మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కన్యాకా పరమేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవాసవి దేవి ప్రతిమకు ప్రత్యేక అభిషేకాలు చేసి అలంకరణ చేశారు. వారం రోజులపాటు శ్రీ కన్యకా పరమేశ్వరి పీఠం ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించారు. చందా విజయ్‌కుమార్, శ్రీనివాస్, భిక్షపతి, రమేశ్, సుదర్శన్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి వాసవిమాత ఆలయంలో వాసవిమాత ఆత్మార్పాణ ది నోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యపూజ, అభిషేకం, అర్చన, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండ చిన్న మల్లేశం, సభ్యులు చేపూరి రాజేశం, బచ్చు పెద్ద మల్లేశం నాగేందర్, తోట శ్రీనివాస్, తోట బాలయ్య, గంప అంజయ్య, మహిళలు పాల్గొన్నారు.

రాజన్న సేవలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే



ప్రసాదం అందిస్తున్న ఆలయ అధికారులు

వేములవాడ: వేములవాడ రాజన్నను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆదివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం వేదోక్త ఆశీర్వచనం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

సిరిసిల్లటౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి ప్రభాకర్ పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మాదిగ, ఉపకులాల ఐక్యతను చాటడానికి ఈనెల 13న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బహిరంగసభకు సామాజిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

- టిస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు



రవీందర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

గంభీరావుపేట: సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం జరిగేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈనెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని టిస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి ఐదువేల మంది వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ నిర్వహించే సభకు కార్యకర్తలు, నాయకులు తరలిరావాలన్నారు.

‘కొండూరి’కి సన్మానం

నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్‌సీడీసీ), బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా వరుసగా రెండోసారి నియమితులైన టిస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావును బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, నాయకులు దయాకర్‌రావు, లింగం యాదవ్, శేఖర్‌గౌడ్, రాజేందర్, ఎగదండి స్వామి, రమేశ్, గౌసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 13న జరిగే చలో నల్లగొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాలరావు, మాట్ల మధు, రాజు, దేవదాస్, మిరాల భాస్కర్ యాదవ్, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎసిరెడ్డి రాంరెడ్డి, సురభి నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: యువత సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆపార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే. మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ దివంగత నాయకుడు కోడం సత్యనారాయణ కుమారుడు కోడం అమర్‌తో పాటు సుమారు యాభై మంది యువత పార్టీలో చేరారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న భావన ప్రజల్లో బలంగా ఉందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక సీట్లను పార్టీ గెలుస్తుందన్నారు. చేనేత వ్యాపార సంఘం డైరెక్టర్ దూడం శ్రీనివాస్, గుజ్జె నవీన్, రమేశ్, ప్రవీణ్‌తో పాటు పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కోఆప్షన్ సభ్యుడు షాదుల్ సోదరుడు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే మీసేవ ఆపరేటర్ నరేశ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, నర్సింలు, తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతాయి

ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరుతాయని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీనవర్గాలకు చేయూతనందించే ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తుండడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దిక్కుతోచడం లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పరిపాలన న్యాయబద్ధంగా సాగుతోందని, పైరవీలకు తావు లేదని స్పష్టం చేశారు. రాచర్లగొల్లపల్లి, పదిర, ఎల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన సుమారు 300 మంది కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా కార్యదర్శులు లింగంగౌడ్, వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు మర్రి శ్రీనివాసరెడ్డి, గుండ్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, ఎండీ లాలా, శ్రీనివాసరెడ్డి, మహేందర్, సూడిద రాజేందర్, ఎంపీటీసీ కొత్తపల్లి పద్మ, బాలకిషన్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ప్రతిభ సెకండరీ స్కూల్‌లో 2001–2002లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. స్థానిక స్టార్ ఫంక్షన్‌హాల్ వేదికగా పూర్వ విద్యార్థులు కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రతిభ సెకండరీ స్కూల్–ఎల్లారెడ్డిపేట స్కూల్ కరస్పాండెంట్ ఎదురుగట్ల ముత్తయ్య, ఉపాధ్యాయులు గుండాడి వేణురెడ్డి, ఎనగందుల దేవరాజు, బాలరాజులను సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

నేడు మార్కండేయ దీక్షలు

సిరిసిల్లటౌన్: ఈనెల 12న మార్కండేయ దీక్షలు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత మార్కండేయ మాలధారణ దీక్షల సేవాసమితి జాతీయ అధ్యక్షుడు చిలుక నర్సప్ప ఒక ప్రకటనలో తెలిపారు. శివభక్త మార్కండేయ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో మాలధారణ జరపాలని కోరారు.

గ్రామ దేవతలకు పూజలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని నారాయణపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముసలమ్మ–ముసలయ్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఏటా ఇదే మాసంలో ఈ పండుగను నిర్వహిస్తారు. ప్రత్యేకంగా పందిరి ఏర్పాటు చేసి పూజలు చేస్తారు. పోచమ్మ ఆలయం వద్ద రైతులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, సభ్యులు నర్సింహరెడ్డి, పర్శరాం రెడ్డి, దేవిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడి సరికాదు

గంభీరావుపేట(సిరిసిల్ల): కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో దళిత మహిళలపై జరిగిన దాడి సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ కూడెల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. దళిత మహిళలపై విచక్షణా రహితంగా దాడిచేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్లటౌన్: వడ్డెర బతుకుల్లో మార్పులు రావాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధికి తమ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు పల్లెపు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ జాబితాలోంచి ఎస్టీ జాబితాలోకి మార్చాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. నాయకులు సంతోష్, శివరాత్రి ఐలయ్య, బోధన్ రమేశ్, సూర్య ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

సిరిసిల్లటౌన్: ఇంట్లో దేవుడి ఎదుట వెలిగించిన దీపంతో అగ్నిప్రమాదం జరగడంతో సిరిసిల్లకు చెందిన మామిడాల రమేశ్ ఇంట్లో ఆస్తినష్టం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ నేతలతో కలిసి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. రూ8వేలు, 25కిలోల బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు జిందం కళ, కౌన్సిలర్ దేవదాసు, బొల్లి రామ్మోహన్, గాజుల బాలయ్య, వెంగల శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: వేములవాడ మండలం వట్టెంలలో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా కోరెం, స్తంభంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ ప్రశాంత్ ఆదివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సబ్‌స్టేషన్ల పరిధిలోని స్తంభంపల్లి, బూర్గుపల్లి, కోరెం, దుంద్రపల్లి గ్రామాల్లో వి ద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

అయోధ్యకు తరలిన బీజేపీ నాయకులు

బోయినపల్లి: బీజేపీ మండల నాయకులు అయోధ్యకు తరలివెళ్లారు. అయోధ్య రాముని దర్శనం కోసం ప్రత్యేకంగా నడుపుతున్న రైళ్లద్వారా వారు వెళ్లారు. అయోధ్య రామాలయంలో బాలరామున్ని దర్శించుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి తెలిపారు.